batukammanews.com
TEL/2019/78873
# బతుకమ్మ
తాజా వార్తల సద్దిమూట
6 అక్టోబర్ 2026
మంగళవారం

## కర్ణాటక డిఐజీ అరెస్టు



వెబ్ డెస్క్, బతుకమ్మ :తప్పుడు సుప్రీంకోర్టు ఉత్తర్వులతో ఖైదీని విడుదల చేయించిన పరప్పనా అగ్రహారం సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ సోమశేఖర్ ను పోలీసులు అరెస్టు చేశారు. కర్ణాటక పోలీసు శాఖలో డీఐజీ క్యాడర్ లో ఉన్న సోమశేఖర్ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ గా పని చేస్తూ శంకర్ అనే జీవితఖైదీని తప్పుడు పత్రాలతో జైలు నుంచి విడుదల చేయించారు. శంకర్ భార్యతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడని ఆరోపణలు న్నాయి. ఈ నేపథ్యంలోనే పోలీసు శాఖ విచారణ జరిపి సోమశేఖర్ ను సస్పెండ్ చేసి అరెస్టు చేశారు

# పోలీస్‌స్టేషన్ అవరణలో హోటల్ నిర్వాహకుడి ఆత్మహత్యాయత్నం

### కేసులు పెట్టి పోలీసులు వేధిస్తున్నారని ఒంటిపై పెట్రోల్ పోసుకుని అఘాయిత్యాం

నిజామాబాద్ జిల్లా భీంగల్ పోలీస్ స్టేషన్ అవరణలో చిరు హోటల్ వ్యాపారి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఈ సంఘటన సోమవారం ఉధయం జరిగింది. భీంగల్ పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో పొలాస సుధాకర్ అనే వ్యక్తి చాయ్ హోటల్ నిర్వహిస్తున్నాడు. ఇటీవల కాలంలో రాత్రివేళ నిర్ణీత సమయం గడిచిన తర్వాత హోటల్ తెరిచి ఉంచారని సుధాకర్ పై పోలీసులు ఈపెట్టి కేసు నమోదు చేశారు. అయితే స్థానికంగా ఇతరులు అర్ధరాత్రి 12 గంటల వరకు హోటళ్ళు , పాస్ట్ పుడ్ సెంటర్ లు, బిర్యాని పాయింట్ లు తెరిచి ఉంచిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా తనపై కావాలనే కేసు పెట్టి వేదిస్తున్నారని సుధాకర్ కుటుంబ సభ్యుల వద్ద వాపోయారు. సోమవారం పోలిస్ స్టేషన్ కు రావాలని చెప్పడంతో అక్కడికి ఉదయం వెళ్లిన సుధాకర్ తనతో పాటు ప్లాస్టిక్ బాటిల్ లో తెచ్చుకున్న పెట్రోల్ ను పోలిస్ స్టేషన్ ఆవరణలో ఒంటిపై పెట్రలో పోసుకుని నిప్పంటించుకున్నారు. పోట్రోల్ పోసుకున్న సుధాకర్ మంటలు తాళ లేక స్టేషన్ అవరణ అంతకలియ తిరిగి పోర్లాడాడు. స్థానికులు వెంటనే అక్కడ ఉన్న ఇసుక, మట్టిని చల్లి మంటలను అర్పారు.

– భీంగల్, బతుకమ్మ






2 లో






## 35 మంది జూనియర్ లెక్చరర్లపై వేటు

### నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందినట్లు గుర్తింపు
### రెగ్యులరైజేషన్ ప్రక్రియలో పత్రాల పరిశీలనతో వెలుగులోకి..

నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందినట్లు గుర్తించిన 35 మంది జూనియర్ లెక్చరర్లపై ఇంటర్మీడియట్ బోర్డు కఠిన చర్యలు తీసుకుంది. అర్హతలు లేకపోయినా తప్పుడు ధ్రువపత్రాల ఆధారంగా ఉద్యోగాలు పొందినట్లు నిర్ధారణ కావడంతో వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లను క్రమబద్ధీకరించే ప్రక్రియ చేపట్టారు. ఈ క్రమంలో రెగ్యులరైజేషన్‌కు అర్హత కలిగిన వారిని గుర్తించేందుకు అధికారులు వారి విద్యార్హతలు, నియామకానికి సంబంధించిన పత్రాలు, విద్యా ధ్రువపత్రాలను సమగ్రంగా పరిశీలించారు.పత్రాల పరిశీలన సందర్భంగా కొందరు లెక్చరర్లు సమర్పించిన విద్యా ధ్రువపత్రాలపై అనుమానాలు వ్యక్తమయ్యాయి.దీంతో సంబంధిత విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరీక్షా సంస్థల నుంచి ధ్రువపత్రాల ప్రామాణికతపై వివరాలు సేకరించి అధికారులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ పరిశీలనలో 35 మంది జూనియర్ లెక్చరర్లు సమర్పించిన సర్టిఫికెట్లు నకిలీవిగా తేలినట్లు అధికారులు గుర్తించారు.

– హైదరాబాద్, బతుకమ్మ

2 లో

### విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు
## బాటలు వేయాలి

- ఉపాధ్యాయ దినోత్సవంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పిలుపు
- జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



2 లో

### నిజామాబాద్ రెడ్క్రాస్ సొసైటీ చైర్మన్‌గా
## పోతన కర్ లక్ష్మి నారాయణ



3 లో

నిజామాబాద్ రెడ్క్రాస్ సొసైటీ చైర్మన్ గా పోతన కర్ లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు.సోమవారం రెడ్క్రాస్ బిల్డింగ్ లో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది.

– నిజామాబాద్, బతుకమ్మ



4 లో

## ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు వీడనాడాలి

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమాజ ప్రగతిలో గురువుల పాత్ర ఎంతో కీలకమైనందున అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని హితవు పలికారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి,కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి గురుపూజోత్సవానికి శ్రీకారం చుట్టిన అనంతరం మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువాలు, జ్ఞాపికలను బహూకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు ఎంతో మెరుగైన బోధనా సామర్థ్యం,నైపుణ్యాలు కలిగి ఉన్నారని అన్నారు. వారి సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ ప్రభుత్వ బడులలో చదివే పేద కుటుంబాల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే సదాశయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నారని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా తెలంగాణా విద్యార్థులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు, తెలంగాణ మోడల్ స్కూల్స్ లను ఏర్పాటు చేస్తున్నారని గుర్తు చేశారు. నాణ్యమైన భోజనం,ఏకరూప దుస్తులు, ఇతర అన్ని వసతులు కల్పిస్తోందని అన్నారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే ప్రభుత్వ బడులలో మరుగుదొడ్లు, మూత్రశాలల కోసం రూ.21 కోట్ల నిధులను వెచ్చించామని అన్నారు. నిజామాబాద్



రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి బడ్జెట్లో పెద్దపీట వేస్తూ వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందని అన్నారు. తరగతి గదిలోనే భావిభారత పౌరులు రూపొందుతారని, విద్యార్థులకు ఆయా సబ్జెక్టులతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, ధ్యానం, యోగా, పెద్దలను గౌరవించడం వంటి అంశాలను కూడా నేర్పించాలని కల్పించాలని సూచించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సులభంగా విద్యార్థులు ఆకళింపు చేసుకునే రీతిలో ఆధునిక పద్ధతుల్లో బోధన చేయాలని హితవు పలికారు. ఈ దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎఫ్.ఎల్.ఎన్ విధానంపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. అంకితభావం,?నిబద్ధతతో విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులకు తప్పనిసరిగా తగిన గుర్తింపు



లభిస్తుందని, అదే సమయంలో విధుల పట్ల అలసత్వ ధోరణిని ప్రదర్శించే వారిపై చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక ప్రదర్శనలతో అలరింపజేసిన బాలికలకు జ్ఞాపికలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర గీత కార్మిక పారిశ్రామిక సంఘం చైర్మన్ శేఖర్ గౌడ్, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, డీ.ఐ.ఈ.ఓ రవికుమార్, డీ.సీ.ఈ.బీ సెక్రెటరీ సీతయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ అవరణలో హోటల్ నిర్వాహకుడి ఆత్మహత్యాయత్నం

అప్పటికే స్థానికులు సుధాకర్ ను మంటల నుంచి కాపాడేందుకు ప్రయత్నించగా సగం ఒళ్ళు కాలిపోయింది. వెంటనే అంబులెన్సుకు కాల్ చేసి తెప్పించి, చికిత్స నిమిత్తం సుధాకర్ ను నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.

**చిరు వ్యాపారి అత్మహత్యపై**

**భగ్గుమన్న కుటుంబ సభ్యులు.**

భీంగల్ పోలిసుల నిత్యం వేదింపులు భరించలేక ఓంటికి నిప్పంటించుకున్న సుధాకర్ విషయం తెలియడంతో బందువులు కుటుంబ సభ్యులు పోలిస్ లు వైఖరిని నిరసిస్తు పోలిస్ స్టేషన్ ఎదుట బైటాయించారు. వారికి అఖిలపక్షం తోడు రావడంతో స్థానిక పోలిస్ స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. వీ వాంట్ జస్టిస్ అని డిమాండ్ చేస్తు నినాధాలు చేశారు. సుధాకర్ చాయ్ దుకాణం ఎదుట గల కిరణా వ్యాపారీ ద్వారా పోలిస్ లతో వేదింపులు తాళ లేకనే సుధాకర్ బలవన్మరణం యత్నం చేశారని ఆరోపించారు. పీటీ కేసులు పెట్టి వేదించడమే కాకుండా స్టేషన్ కు రావాలని నిత్యం వేదించారని వాపోయారు. సుధాకర్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సుధాకర్ అత్మహత్యాయత్నానికి కారకులపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చివరకు పోలీసులు కుటుంబ సభ్యులను, బంధవులను ఓప్పించి నిరసన విరమింపచేశారు.

**<u>భీంగల్ పోలీస్ స్టేషన్ లో జరిగిన దానిలో</u>**

**పోలీసుల ఏమిలేదు :**

**పోలీస్ కమీషనర్ సాయి చైతన్య**

భీంగల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఒక వ్యక్తి పెట్రోల్ బాటిల్ అగ్గిపెట్టె తీసుకొని వచ్చి తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. అక్కడే ఉన్నటువంటి పోలీసు సిబ్బంది ,స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులు మంటలు ఆర్పి అతనిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించడం జరిగింది. అక్కడ ప్రాథమిక సమాచారం ప్రకారం పోలస సుధాకర్ భీంగల్ నివాసి అతను పాత బస్టాండ్ భీంగల్ లో ఒక టీ స్టాల్ నడుపుకుంటూ జీవిస్తున్నాడు. అతని షాప్ కు ఎదురుగా ఉన్నటువంటి ఒక కిరాణా షాప్ అతను నా దగ్గర సిగరెట్లు కొనడం లేదు అని అతని దగ్గరికి ఇద్దరు రిపోర్టర్లను పంపించి బెదిరించడం జరిగింది. అదేవిధంగా అర్ధరాత్రి వరకు?లో షాపు నడిపిస్తున్నాడని పోలీసు వారు డ్యూటీ లో భాగముగా అతనిపై ఈ పెట్టి?కేసు వేయడం జరిగింది. రిపోర్టర్ బెదిరించిన విషయాన్ని మనసులో పెట్టుకొని సుధాకర్ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్ వచ్చి ఆవరణలో నిప్పంటించుకోవడం జరిగింది. ఇట్టి విషయంలో పోలీసు వ్యవస్థకు గాని అతనికి గాని ఎలాంటి ప్రత్యక్ష సంబంధం లేదని తెలియజేస్తున్నాము.

**భీంగల్ ఎస్ఐ పై క్రిమినల్ కేసు**

**నమోదు చేసి సస్పెండ్ చేయాలి**

**భీంగల్ బంద్ కు పిలుపు నిచ్చిన మాజీ మంత్రి,**

**బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి**

భీమ్గల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై తిరుపతి వేధింపులు తాళలేక నిరుపేద వెనుకబడిన తరగతికి చెందిన పొలాస సుధాకర్ అనే వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం అత్యంత బాధాకరమని, దురదృష్టకరమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు పక్కన టీస్టాల్ నడుపుకుంటూ జీవనం సాగించే ఒక సామాన్యుని పోలీసు అధికారి ప్రాణాల మీదికి తెచ్చే స్థాయికి వేధించడం గర్హనీయమని మండిపడ్డారు. భీమ్గల్ ఎస్సై తిరుపతి విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేయడం, అక్రమ ఇసుక వ్యాపారులతో చేతులు కలిపి దందాలు నడపడం, అమాయకులను పోలీస్ స్టేషన్కు పిలిపించి చితకబాది బూతులు తిడుతూ దౌర్జన్యాలు చేయడం నిత్యకృత్యంగా మార్చుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ అరాచకాలపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ (సీపీ) దృష్టికి గతంలోనే పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ, ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే మరింత బరితెగించి వ్యవహరిస్తున్నారని విమర్శించారు పోలస సుధాకర్ ఆత్మహత్యయత్నం విషయంలో పోలీస్ లది ఎలాంటి ప్రమేయం లేదని పోలిస్ కమీషనర్ మాట్లాడటం పూర్తిగా బాధ్యతరహిత్యం అని ఎమ్మెల్యే అన్నారు. బాధితుడు పోల సుధాకర్ హాస్పిటల్ లో మీడియాతో మాట్లాడుతూ భీంగల్ ఎస్ఐ తిరుపతి , కానిస్టేబుల్ లు ఇద్దరు తనను తరుచు వేదిస్తూ న్నారు అని అంత క్లియర్ గా చెప్పిన తరువాత కుడా సీపీ ఇందులో ఎస్. ఐ, పోలీసుల ప్రమేయం లేదు అనడం సీపీ బాధ్యత రాహిత్యమని నిరసనగా , వెంటనే ఎస్ఐ తిరుపతి పై కఠిన చర్యలు తీసుకోవాలని అతన్ని అరెస్ట్ చేసి ఉద్యోగం నుండి వెంటనే డిస్మిస్ చేయాలని డిమాండ్ చేస్తూ రేపు భీంగల్ బంద్ కి పిలుపునిచ్చారు.ఈ బంద్ కి భీంగల్ ప్రజలు, వ్యాపార వర్గాలు స్వచ్ఛదంగా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

# 35 మంది జూనియర్ లెక్చరర్లపై వేటు

అర్హత ప్రమాణాలను పాటించకుండా తప్పుడు ధ్రువపత్రాల ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగడం నిబంధనలకు విరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. దీంతో సంబంధిత లెక్చరర్లపై శాఖాపరమైన చర్యలు చేపట్టడంతో పాటు, వారిని ఉద్యోగాల నుంచి తొలగించే నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.నకిలీ ధ్రువపత్రాల వ్యవహారంలో బాధ్యులైన వారిపై తదుపరి చర్యల విషయంలోనూ అధికారులు పరిశీలన జరుపుతున్నట్లు తెలుస్తోంది. సర్టిఫికెట్ల తయారీ, సమర్పణ, వాటి ఆధారంగా ఉద్యోగం పొందిన అంశాలపై అవసరమైన మేరకు విచారణ కొనసాగించే అవకాశం ఉంది.ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకం, రెగ్యులరైజేషన్ ప్రక్రియలో విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాల ప్రామాణికతను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నియామకాలు, రెగ్యులరైజేషన్ ప్రక్రియల్లో మరింత కఠినమైన ధ్రువపత్రాల పరిశీలన చేపట్టే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# దగ్గు.. దేనికి సంకేతం?

మారుతున్న వాతావరణం, అలర్జీల వల్ల వ్యాపించే దగ్గును చాలామంది తేలిగ్గా తీసుకుంటారు. కానీ, వారాల తరబడి ఇదే తీరుగా ఉంటే అది శ్వాసకోశ సమస్యలకు దారి తీస్తుంది. లక్షణాలు ఒకేలా అనిపించినప్పటికీ, వ్యాధి తీవ్రత వేర్వేరుగా ఉండొచ్చు. సరైన కారణాన్ని గుర్తించకుండా అంచనాలతో సొంత వైద్యం చేసుకోవడం వల్ల ప్రాణాలకే ప్రమాదమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఊపిరితిత్తులు, శ్వాసనాళాల సమస్యల వల్ల మాత్రమే కాకుండా, శరీరంలోని ఇతర భాగాల్లో తలెత్తే అనారోగ్యాల వల్ల కూడా దగ్గు రావచ్చు. ఆ రకాలేమిటో తెలుసుకుందాం..

**ఆస్తమా:** దగ్గుతో పాటు పిల్లికూతలు, ఛాతీలో బిగుతుగా ఉండటం, ఆయాసం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. రాత్రి వేళల్లో, నిర్దిష్ట పరిస్థితుల్లో ఈ సమస్య మరింత ఎకువవుతుంది.

**సీవోపీడీ:** నిరంతరం తగ్గని దగ్గు, కఫం పడటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది సీవోపీడీకి సంకేతం. ముఖ్యంగా పొగతాగే అలవాటు ఉన్నవారిలో, కాలుష్యానికి గురయ్యేవారిలో ఇది ఎకువగా కనిపిస్తుంది.

**యాసిడ్ రిఫ్లక్స్:** కడుపులోని యాసిడ్ తిరోగమనం చెంది అన్నవాహిక ద్వారా గొంతులోకి చేరినప్పుడు కూడా దగ్గు వస్తుంది. చాలామందికి గుండెల్లో మంట లేకపోయినా ఈ రకమైన దగ్గు రావచ్చు.

**పోస్ట్-నాసల్ డ్రిప్:** ముకు లేదా సైనస్ భాగాల నుంచి శ్లేష్మం గొంతులోకి కారడం వల్ల కూడా నిరంతరం దగ్గు వస్తుంటుంది.

లక్షణాలు ఒకేలా ఉన్నంత మాత్రాన వ్యాధి ఒకటే కావాలని లేదు. పదేపదే దగ్గు వస్తుంటే దానిని సాధారణ అలెర్జీ లేదా ఇన్ఫెక్షన్గా భావించి, డాక్టర్ సలహా లేకుండా మెడికల్ షాపుల్లో దొరికే మందులు వాడటం సరైన పద్ధతి కాదు. దీనివల్ల అసలైన జబ్బును ప్రారంభంలోనే గుర్తించే అవకాశం కోల్పోతారు.



వైద్యులు రోగి దగ్గు తీవ్రత, అది ఎంతకాలంగా ఉందో పరిశీలిస్తారు. అలాగే ధూమపానం, కాలుష్యానికి గురికావడం వంటి అంశాలను, ఇతర అనారోగ్య చరిత్రను సమీక్షించిన తర్వాతే ఎక్స్-రే, సిటి సాన్ లేదా లంగ్స్ పంక్షన్ టెస్టులు అవసరమో లేదో నిర్ధారిస్తారు.

**ఈ పరీక్షలు అవసరం**

బ్లడ్ షుగర్: ఒబేసిటీ ఉన్నా, కుటుంబసభ్యుల్లో ఎవరికైనా రక్తంలో గ్లూకోజ్ స్థాయి ఎక్కువగా ఉన్నా, వయసు పెరిగేకొద్దీ మధుమేహానికి దగ్గర అవుతున్నట్టే. మధుమేహ కుటుంబ చరిత్ర ఉన్నవారు.. 30 ఏళ్ల నుంచే తరచూ పరీక్షలు చేయించుకోవాలి.

**బ్లడ్ ప్రెషర్ (బీపీ):** దేహంలో ప్రవహించే రక్తం.. నాళాలపై కలిగించే ఒత్తిడిని 'రక్త పీడనం' అంటారు. ఈ పీడన స్థాయి మన ఆరోగ్యాన్ని సూచిస్తుంది. బీపీ పెరగడం వల్ల గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. 18 ఏళ్లు పైబడిన వాళ్లు తరచూ బీపీ పరీక్షించుకోవాలి.

# నిజామాబాద్ రెడ్క్రాస్ సొసైటీ చైర్మన్‌గా పోతన కర్ లక్ష్మి నారాయణ

నిజామాబాద్, బతుకమ్మ :నిజామాబాద్ రెడ్క్రాస్ సొసైటీ చైర్మన్ గా పోతన కర్ లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు. సోమవారం రెడ్క్రాస్ బిల్డింగ్ లో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీఎన్నికల అధికారి,డీసీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్త కార్యవర్గం ను ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్గా డాక్టర్ శీను నాయక్, కోశాధికారిగా కెంపుల నాగరాజు, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు గా జెస్సు అనిల్ కుమార్ లని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారంరెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే.15 మందిసభ్యుల మెజారిటీ ఓట్లు ద్వారా ఎంపిక కాగా వారిలో మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకుకొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోసైటి నూతన ఎన్నికైన సభ్యుల చేతఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్





మేనేజింగ్కమిటీ సభ్యులు దికొండ యాదగిరి, మల్లెపూల జగన్మోహన్ గౌడ్, బుస్సా ఆంజనేయులు, నరాలసుధాకర్, కొండ సత్య ప్రసాద్, కరిపె రవిందర్, యెండల సుధాకర్, చౌహన్ బాలజీ, పద్మసుభాష్, అబ్బాపూర్ రవీందర్, బి రంజిత్ లు ఉన్నారు.

# ఒకటో టౌన్ఎస్ హెచ్ ఓ గా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ




నిజామాబాద్రైం,, బతుకమ్మ ::నిజామాబాద్ నగరఒకటో టౌన్ ఎస్ హెచ్ ఓ గా బుక శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. సోమ వారం స్థానికపోలీస్ స్టేషన్ లో ఆయన ఎస్ హెచ్ ఓ గా విధుల్లో చేరారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలోసీఐల బదిలీ లో భాగంగా నార్త్ రూరల్ సర్కిల్ సీఐ గా ఉన్న బుక శ్రీనివాస్ వన్ టౌన్ఎస్ హెచ్ ఓ గా నియమితులు అయ్యారు. ఇక్కడ ఎస్ హెచ్ ఓ గా పని చేసిన రఘుపతి ని మల్టి జోన్ఐజి కార్యాలయం లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఒకటో టౌన్ ఎస్ హెచ్ ఓ గాబాధ్యతలు స్వీకరిం చిన శ్రీనివాస్ కు స్టేషన్ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. నిజామాబాద్ సబ్డివిజన్ లో పనిచేసిన అనుభవం తో నగరంలోని స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకుతొలి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

# విద్యార్థి పైదాడి చేసిన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి





## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు పిడిఎస్‌యు ఫిర్యాదు

ఇందూర్,బతుకమ్మ:మోర్తాడ్ మండలకేంద్రంలో గల ప్రభుత్వ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నవిద్యార్థి నవీన్ పై పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ ఏ కారణం లేకుండా విద్యార్థులపైఅతి కిరాతకంగా హింసించి వాతలు వచ్చే విధంగా కొట్టడాని అతనిని సస్పెండ్ చేయాలనిపిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు సురేందర్డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం పిడిఎస్యు నిజామాబాద్ , కామారెడ్డి సంయుక్త జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎం నరేందర్ మాట్లాడుతూమోర్తాడ్ బిసి వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థి నవీన్ ను వాతలు వచ్చే విధంగా.. శరీరం రంగు మారెలా చితిక బాది చెప్పారని మాటలు తిడుతూ కొట్టినప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణనేర్పడం అంటే చితకబాదడం కాదు కదా అని విద్యార్థులకు ప్రేమ పూర్వకంగా విద్య నేర్పాలి, వారికి శ్రద్ధ కలిగే విధంగా శిక్షణ కొనసాగాలి అన్నారు. పిల్లలు తప్పు చేస్తేతల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ చేయాలి... కానీ ఆసుపత్రికి పాలయ్యే విధంగాకొట్టడం, హింసించడం సమంజసం కాదని వారు తెలిపారు. అలాగే విద్యార్థి చికిత్స కోసంఅయ్యే ఖర్చు అంత ప్రభుత్వమే భరించాలి అనిఆయన తెలిపారు ఈ ఘటనపై విచారణ జరిపి భవిష్యత్తులో ఏ విద్యార్థుల పై ఇలాంటి చర్యలుఉపాధ్యాయులు చేపట్టకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లోపిడిఎస్ యు జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్ ,ఏరియా అధ్యక్షుడు డి. నిఖిల్ , ప్రధానకార్యదర్శి ఈ.రాజు , ఏరియా నాయకులు వినోద్ ,రాజేష్ , శివ , కుటుంబ సభ్యులు గణేష్ , కళావతి , సురేష్ , స్వప్న పాల్గొన్నారు

# ఫిజియోథెరపీ సెంటర్ రీ-ఓపెన్‌కు లంచం డిమాండ్

### లంచం తీసుకుంటూ పట్టుబడ్డ డీఎంహెచ్‌వో వ్యక్తిగత సహాయకుడు

### రంగారెడ్డి డీఎంహెచ్ వోను అదుపులోకి తీసుకున్న ఏసీబీ



రంగారెడ్డి, బతుకమ్మ : ఎల్.బి.నగర్‌లోని ఓ ఫిజియోథెరపీ సెంటర్‌ను రీ-ఓపెన్ చేసేందుకు రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేశారన్న ఆరోపణలపై డీఎంహె చ్ వో స్వర్ణకుమారిని సోమవారం ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బాధితుడి నుంచి ఎల్.బి.నగర్ వద్ద లక్ష రూపాయలు తీసుకుంటుండగా సహాయకుడు శ్రీనివాస్ తీసుకుంటుండగా రంగారెడ్డి ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వ్యక్తిగత సహాయకుడు శ్రీనివాస్ ప్రైవేట్ డ్రైవర్ ఇచ్చిన వాంగ్మూలం మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న డీఎంహెచ్ వో స్వర్ణకుమారిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని శివరాంపల్లిలోని కార్యాలయానికి తరలించారు. డీఎంహెచ్ వో?స్వర్ణకుమారితో పాటు శ్రీనివాస్, అతని ప్రైవేట్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

# ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత

## అదనపు కలెక్టర్ భుజంగరావు

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణితో పాటు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సి.ఎం ప్రజావాణి కార్యక్రమాల ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అధికారులకు సూచించారు. వెంటది వెంట ఆర్జీలను పరిష్కరిస్తూ వివరాలను ఆ న్ లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 107 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు డీఆర్ఓ గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్ రావు, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చంద్రశేఖర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు.

### ఆర్.టీ.ఐ చట్టంపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు



సమాచార హక్కు చట్టం వారోత్సవాలను పురస్కరించుకుని ప్రజలకు అవగాహన పెంపొందించేందుకు జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. ప్రజావాణి అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 5 నుండి 12వ తేదీ వరకు ఆర్టీఐ వారోత్సవాలను అన్ని స్థాయిలలో నిర్వహిస్తూ, సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్లకు అన్యాయం



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ ఎంపికలలో కేవలం ఇద్దరూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను మాత్రమే ఎంపిక చేయడాన్నీ జిల్లా ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కార్యవర్గం తీవ్రంగా ఖండించింది. ఈ విషయంలో గతంలో అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రాలు ఇచ్చిన విస్మరించడం అక్షేపనీయమన్నారు.ఎల్ఎఫ్ ఎల్ హెచ్ఎం లు విధి నిర్వహణలో ఎస్ఎ లతో సమాన కేడర్ గా కాకుండా అడ్మినిస్ట్రేటర్ లుగా తీసుకొని ఎంపిక చేయకపోవడం శోచనీయమన్నారు. ఎంపిక తీరును తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. ఈ విషయాలు మళ్లీ పునరావృతం కాకుండా జిల్లా పాలనాధికారిణిని కలుస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లను అడ్మినిస్ట్రేటివ్ బేస్ గా తీసుకోవాలని, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్స్ కు, ఆయలకు వెంటనే విత్తనాలు విడుదల చేయా లనిప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న జీవో నెంబర్ 25 ను సవరిస్తూ తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని డిమాండ్ చేశారు. పై అంశాలను ఎన్నిసార్లు పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించడానికి రాష్ట్ర కార్యవర్గానికి వివరించడం జరుగుతుందన్నారు. త్వరలోనే ఈ అంశాలపై కార్యచరణ రూపొందించి ఆ దిశగా ముందుకు వెళ్తామన్నారు.ఈ సమావేశంలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు కే మల్లారెడ్డి,?గౌరవ అధ్యక్షులు కొట్టూరు దేవదాస్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, కోశాధికారి జి సురేష్ రెడ్డి, చంద్రు నాయక్, రత్నకుమారి, కే నరేందర్, పి స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ నియోజకవర్గంలో నూతన పీఏసీఎస్ చైర్మన్లకు సత్కారం

నిజాంసాగర్, బతుకమ్మ : నిజాం సాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా బాధ్య తలు స్వీకరించిన పీఏసీ ఎసచైర్మన్లు ధర్మారెడ్డి గారి రాంరెడ్డి (అడ్వకేట్), పట్లోళ్ల జనార్దన్ రెడ్డి, భుజంగారి వినోద లను కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.రైతుల సంక్షే మం,సహకార రంగ అభివృద్ధి, ప్రజా సేవే లక్ష్యంగా నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్ర జా పండరి, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, సీని యర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కమలాపురం పాఠశాలలో అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలి

### కలెక్టర్‌కు పీడీఎస్ యూ వినతి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : డిచ్ పల్లి మండలంలోని కమలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పీడీఎస్ యూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ భుజంగ రావుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. అనిల్, డిచ్ పల్లి మండల కార్యదర్శి మున్న కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారంతో ముడిపడి ఉన్న మధ్యాహ్న భోజన పథకంలో బియ్యం వినియోగం, విద్యార్థుల సంఖ్య, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై అనుమానాలు ఉన్నాయని తెలిపారు. అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, ప్రభుత్వ బియ్యం, నిధులు లేదా ఇతర వనరుల దుర్వినియోగం జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ నష్టాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి ఆల్గోట్ సృజన్, జిల్లా నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభావంగా అల్ఫోర్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించు కొని బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా జరుపుకు న్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు,పెద్ద సంఖ్యలో పాల్గొని రంగు రంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదా యబద్ధంగా బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు, మహిళల్లో ఐక్యత, సాంస్కృతిక చైతన్యం పెంపొందించే విధంగా వివిధ కార్యక్ర మాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు. బతుకమ్మ పం డుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి ప్రతీక అనిప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని వారు పిలుపుని చ్చారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం.. బతు కమ్మ పండుగను ఘనంగా జరుపుకుందామ న్నారు. ఈ కార్యక్రమం లో నిజామాబాద్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి, ప్రిన్సిపాల్స్ విట్టల్, అమరేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## 7న నిజామాబాద్‌కు తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ రాక

### బహిష్కరణ ఘటనలపై బాధితులతో భేటీ కానున్న చైర్మన్, సభ్యులు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : జిల్లాలోని పలు ప్రాంతాలలో చోటు చేసుకుంటున్న సామాజిక బహిష్కరణ ఘటనలపై బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ ఈ నెల 7న నిజామాబాద్ పర్యటనకు విచ్చేయనుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, డా. బాల లక్ష్మీలు సాంఘిక బహిష్కరణకు గురైన బాధితులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకోనున్నారని అన్నారు. ఈ నెల 7న నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు బాధితులతో కమిషన్ ప్రతినిధులు ఫిర్యాదులను స్వీకరిస్తారని తెలిపారు. బాధితులు కమిషన్ చైర్మన్, సభ్యులను నేరుగా కలిసి విజ్ఞాపనలు, ఫిర్యాదులు అందజేయవచ్చని సూచించారు.

## ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు వీడనాడాలి






### ఇచ్చిన హామీలు అమలు చేయాలి.

### సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ప్రజా వ్యతిరేక విధానాలు వీడనాడి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల పట్ల నిరంకుశ, నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి, ప్రజల నడ్డి విరుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడంలో నరేంద్ర మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ చేయూత పెన్షన్లు అందజేయాలన్నారు. ముఖ్యంగా బీడీ కార్మికులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలందరికీ చేయూత పెన్షన్లు ఇవ్వాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ , నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించి?ప్రజలకు ఉపశమనం కలిగించాలన్నారు. రైతులకు విద్యుత్ కోతలు, 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రైతులందరికీ రుణమాఫీ సమగ్రంగా అమలు చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను సక్రమంగా, సమగ్రంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, డివిజన్ కార్యదర్శులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, నగర కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా నాయకులు కే.గంగాధర్, బి.మల్లేష్, డి.కిషన్, ప్రజా సంఘాల నాయకులు కే.సంధ్యారాణి, కే.గణేష్, అనిల్, సాయిబాబా, సాయరెడ్డి, లింగం, ఒడ్డెన్న, నసీర్, మున్నా, చరణ్, సృజన్, రమేష్, మానస, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన

ఆర్మూర్, బతుకమ్మ : ఆర్మూర్ పట్టణ కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసి ధర్మ సమాజ్ పార్టీ గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో తాళ్ళ రాంపూర్ గ్రామ గౌడ గీతా కార్మికుల, దళిత కుటుంబాలపై గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ)సభ్యుల పెత్తనంపై భారీ నిరసన ధర్నా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కండెల సుమన్ మాట్లాడుతూ ఏర్గట్ల మండలం తాళ్ళ రాంపూర్ గ్రామంలో వీడీసీ 39 గీత కార్మికులు, 11 మంది దళిత కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేశారు. దీని గురించి అక్కడున్న వీడిసి పై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కి చెప్పాగా వారం రోజుల్లో ఈ సమస్య పరిష్కారం చేస్తామని మాటివ్వడం జరిగింది కానీ ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ గౌడ, డిఎస్పీ ఆధ్వర్యంలో ఆర్మూర్లో భారీ ధర్నా చేపట్టారు. భారత రాజ్యాంగ విరుద్ధమైన వీడీసీలను వెంటనే రద్దు చేయాలని జేఏసీ డిమాండ్ చేస్తూ వీడిసి ముసుగులో అగ్రకులానికి చెందిన పెత్తందారులు బీసీ ఎస్సీ ఎస్టీలపై పెత్తనం చెలాయిస్తూ బహిష్కరించారు. ఈ సంఘటనపై ప్రజాస్వామ్యం బద్ధంగా ఎన్నికైన స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, అలాగే స్థానిక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి బాధితుల పక్షాన లేకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారు కూడా స్పందించి బాధితుల పక్షాన బాధితులకు న్యాయం చేసే వరకు వాళ్ళ పక్షాన నిలబడాలని కోరారు. బాధితులకు వెంటనే న్యాయం చేయని యెడల ఈ ధర్నా కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తూ డిఎస్పీ, జేఏసీ ప్రతినిధులతో గౌడ సంఘాల ప్రతినిధులతో వేలాది మందితో జేఏసీ?చైర్మన్ డా విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షులు రామా గౌడ్, జేఏసీ రాష్ట్ర నాయకులు ప్రేమ్, మహిపాల్, జిల్లా నాయకులు మెడ గంగారం, సుదర్శన్, మురళి, ఉమేష్, మహేష్, భుమేష్, మహిపాల్, మహేష్, మొకుదెబ్బ జాతీయ నాయకుడు నర్సా గౌడ్, గౌడ కుల సంఘాలు, సీపీఐ, ఆమ్ ఆద్మీ పార్టీ తదితరులు పాల్గొన్నారు.




## చివరి ఆయకట్టు రైతుల పొలాలకు సాగునీరు అందించాలి

### బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడ, బతుకమ్మ : నిజాంసాగర్ 25వ నంబర్ కెనాల్ ద్వారా చివరి ఆయకట్టులోని కొల్లూరు, నాగారం, దామరంచ, అన్నారం గ్రామాల రైతుల పొలాలకు సాగునీరు అందడం లేదని రైతులు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.రైతుల సమస్యను తెలుసుకున్న పోచారం వెంటనే సంబంధిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి 25వ నంబర్ కెనాల్‌లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టి, వ్యర్థాలను తొలగించి, చివరి ఆయకట్టు వరకు సాగునీరు సక్రమంగా చేరేలా చర్యలు తీసుకున్నారు. దీంతో కొల్లూరు, నాగారం, దామరంచ, అన్నారం గ్రామాల రైతుల పొలాలకు సాగునీరు చేరడంతో చివరి దశలో ఉన్న పంటలకు ఎంతో మేలు జరిగిందన్నారు. సాగునీరు అందడంతో ఆనందం వ్యక్తం చేసిన రైతులు, తమ సమస్యను వెంటనే పరిష్కరించి పంటలను కాపాడినందుకు పోచారంకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా 25వ నంబర్ కెనాల్ చివరి ఆయకట్టు వరకు పూర్తిస్థాయిలో సాగునీరు అందేలా మరో రెండు రోజుల పాటు నిజాంసాగర్ నుంచి కెనాల్‌కు నీటిని కొనసాగించాలని రైతుల అభ్యర్థన మేరకు పోచారం ఇరిగేషన్ అధికారులకు సూచించారు. చివరి ఆయకట్టు రైతు పొలానికి కూడా నీరు అందాలని, ప్రతి ఎకరం పచ్చగా ఉండాలనే లక్ష్యంతో రైతుల సమస్యల పరిష్కారానికి పోచారం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయా గ్రామాల రైతులు



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# 22-ఏ నిషేధిత భూ సమస్యలపై సత్వరమే స్పందించాలి

**అర్హులైన వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలి**

**రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ సలహాదారు, రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష**




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : 22-ఏ నిషేధిత భూములకు సంబంధించి ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు,అర్జీలపై సత్వరమే స్పందించాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి సోమవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెవెన్యూ అధికారులు, అన్ని మండలాల తహసిల్దార్లతో రెవెన్యూ సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా 22-ఏ నిషేధిత భూములకు సంబంధించి దరఖాస్తుదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకూడదని అన్నారు. భూభారతి చట్టం మార్గదర్శకాలను పాటిస్తూ, రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్జీలను వెంటదివెంట పరిష్కరించాలని హితవు పలికారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులు ఇబ్బందులు పడకూడదని, అర్హులకు పూర్తి న్యాయం జరిగేలా అధికారులు చొరవ చూపాలన్నారు. అన్ని దరఖాస్తులను వారం పది రోజుల్లోపు పరిష్కరించాలని స్పష్టమైన గడువు విధించారు. ఇదే తరహాలో భూభారతి, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం విషయంలోనూ జాప్యానికి తావులేకుండా చూడాలన్నారు. దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని, ప్రాధాన్యత క్రమంలో దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువుల శిఖం భూముల కబ్జాలను ఉపేక్షించకూడదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు స్పష్టం చేశారు. అవసరమైన చోట పకడ్బందీగా సర్వే నిర్వహించి, హద్దులను నిర్ధారిస్తూ ప్రభుత్వ భూములు, శిఖం భూములను పరిరక్షించాలని సూచించారు. రెవెన్యూ, అటవీ భూవివాదాల పరిష్కారానికి త్వరలోనే జాయింట్ సర్వే జరిపిస్తామని అన్నారు. కాగా ఇసుక రవాణా నిబంధనలకు అనుగుణంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సాయంత్రం 5.00 గంటల తరువాత ఇసుక రవాణా చేస్తూ వాహనాలు తిరుగకూడదని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ధాన్యం సేకరణ కోసం ప్రణాలికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం రవాణాకు వాహనాల కొరత ఏర్పడకుండా చూసుకోవాలన్నారు. కాగా డబుల్ బెడ్రూమ్ ఇళ్ళ కేటాయింపులో పారిశుధ్య కార్మికులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇప్పటికే నిజామాబాద్,బోధన్ పట్టణాలలో వారికి రెండు పడక గదుల ఇళ్ళను కేటాయించడం జరిగిందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, డీ.ఆర్.ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయకుమారి, అన్ని మండలాల తహసిల్దార్లు,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ముంబైలో నివసిస్తున్న ఏర్గట్ల పిట్ల రామును సన్మానించిన ప్రొఫెసర్ కోదండరాం

**పిట్ల రాము,తెలంగాణ ఉద్యమ ఫోటో జర్నలిస్టుగా ముంబాయిలో గుర్తింపు**

ఏర్గట్ల,బతుకమ్మ:తెలంగాణ గుర్తింపు కమిటీ ఆదివారం రోజున ముంబయిలోని ఆంధ్రమహాసభ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకంగా పని చేసిన ఉద్యమకారులను,గుర్తించి వారికి న్యాయం చేయాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ ఉన్నతస్థాయి బృందం ముంబయిలో పర్యటించడం జరిగిందని ముంబైలో నివసిస్తున్న తెలంగాణ ఉద్యమంలో ఫోటో జర్నలిస్టుగా చురుకుగా పనిచేసిన ఏర్గట్ల గ్రామానికి చెందిన పిట్ల రాము తెలిపారు.ఇట్టి సందర్భంలో బతుకమ్మ తో పిట్ల రాము మాట్లాడుతూ,అర్హులైన ప్రతి ఉద్యమ కారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్,మోతే శోభన్ రెడ్డి,తెలిపారని అన్నారు.ఇట్టి సందర్భంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ కమిటీ సభ్యులమైన మేము ముంబై కి రావడం జరిగిందని అన్నారు. ముంబై లో తెలంగాణ ఉద్యమంలో ఫోటో జర్నలిస్టుగా చురుకుగా పనిచేసిన ఏర్గట్ల గ్రామానికి చెందిన పిట్ల రామును శాలువా పూల



బొకేతో ఘనంగా సన్మానించారు.

# ఏర్గట్లలో అక్రమ ఓట్ల తొలగింపుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా,ర్యాలీ

**కేంద్ర ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి**

**ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ళ శివకుమార్ డిమాండ్..**

ఏర్గట్ల,బతుకమ్మ:సర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ )సర్వే పేరుతో నిబంధనలకు విరుద్ధంగా అర్హులైన ఓటర్ల ఓట్లను తొలగించడాన్ని నిరసిస్తూ ఏర్గట్ల మండల కేంద్రంలో బస్టాండ్ శివాజీ విగ్రహం వద్ద ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించిఏర్గట్ల ప్రధాన చౌరస్తాలో కేంద్ర ఎన్నికల కమిషన్ వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు నిరసన తెలిపారు.అనంతరం కేంద్ర ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ళ శివకుమార్ మాట్లాడుతూ, అర్హులైన ఓటర్ల ఓట్లను అక్రమంగా తొలగించడం





ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమే అని ఓటు హక్కును కాలరాసే విధంగా కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న వైఖరి సరైంది కాదు.ఓట్ల తొలగింపుకు బాధ్యత వహిస్తూ కేంద్ర ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి,అని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం,ప్రజల ఓటు హక్కు కాపాడటం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఏర్గట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేండ్ల రాజారెడ్డి, కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరిపల్లి లింగారెడ్డి,గడ్డం జీవన్,బద్దం లింగారెడ్డి,పన్నాల నర్సరెడ్డి,మేకల సాయన్న,ముస్కు మోహన్ రెడ్డి,సజ్జనపు రవి,మురళి గౌడ్,కూరాకుల బోర్రన్న,షేక్ సలీం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పరిధిలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు,వివిధ విభాగాల కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషనర్ దిష్టిబొమ్మ దహనం

కమ్మర్‌పల్లి, బతుకమ్మ :కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ.. నోటీసులు ఇవ్వకుండా ఓటర్ల పేర్లు తొలగించడం రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారు.ఎన్నికల కమిషన్ తీరును నిరసిస్తూ జ్ఞానేష్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీసీసీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సర్పంచ్ లు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర ముగింపు



జగిత్యాల, బతుకమ్మ :కిసాన్ మోర్చా నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన తొమ్మిది రోజుల పాటు జరిగిన సైకిల్ యాత్ర విజయవంతమైంది. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, వారి సమస్యల పరిష్కారానికి వినతి పత్రాలు అందిస్తూ, ప్రజల్లో అవగాహన కల్పిస్తూ సైకిల్ యాత్ర విజయవంతంగా ముగిసింది.నిజామాబాద్ జిల్లా బోధన్ లో ప్రారంభమైన సైకిల్ యాత్ర సోమవారం 9వ రోజు చౌట్‌పల్లి నుంచి ప్రారంభమైన యాత్ర వెల్లుల్ల, మెట్పల్లి, కోరుట్ల, మాదాపూర్, పైడిమడుగు, రాయికల్ వరకు కొనసాగి ముగిసింది.ఈ సైకిల్ యాత్రలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనూప్ రావు , బీజేవైఎం జగిత్యాల జిల్లా అధ్యక్షులు శేఖర్ రెడ్డి , కిసాన్ మోర్చా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు పాటుకూరి తిరుపతిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గల్ఫ్ కార్మికుల ఆర్థిక సాయం..



కమ్మర్‌పల్లి, బతుకమ్మ :గల్ఫ్‌లో మృతి చెందిన కమ్మర్ పల్లి మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన పొన్నం హరీష్ గౌడ్ కుటుంబానికి తోటి గల్ఫ్ కార్మికులు అండగా నిలిచారు.హరీష్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకునేందుకు తోటి కార్మికులు విరాళాలు సేకరించి రూ.64,500 రూపాయలను సోమవారం రోజున కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సాయం అందేలా విరాళాల సేకరణలో కీలకంగా వ్యవహరించిన సుందరగిరి పరమేశ్, పొన్నం రాజులను హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు అభినందించారు.ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన గల్ఫ్ కార్మికుల మానవతా దృక్పథాన్ని హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు కొనియాడారు.కార్యక్రమంలో అంజయ్య, సంజీవ్, తిరుపతి, రెండ్ల రాజు, శనిగరపు జలంధర్, జాల రాజు, డా.అనిల్, భాస్కర్, మహేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు...



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండలంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపికలో అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇల్లు పంపిణీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. నా1, నా2, నా3 లిస్టులతో సంబంధం లేకుండా అసలైన అర్హులను గుర్తించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ గాండ్ల మధు, నాయకులు దౌర్ సాయిలు, కొత్తపల్లి రవికిరణ్, పార్వతి ప్రవీణ్, సాయికిరణ్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ..






రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రంథాలయ సంస్థ రీడింగ్ రూమ్‌లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం రూ.70,000 విలువైన స్టడీ మెటీరియల్‌ను సోమవారం హైదరాబాద్‌కు చెందిన హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమం రుద్రూర్ గ్రామ సర్పంచ్ ఇందూర్ సునీత చంద్ర శేఖర్, పాలకవర్గం, రైడ్స్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతి రెడ్డి రాజారెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచించారు. విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్ అందించిన హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు డా. హిమజా రెడ్డి, రవితేజ, ఇందూర్ మోడల్ స్కూల్ యజమాని కొడాలి కిషోర్, విద్యా వికాస్ శ్రీనివాస్, వంశీ స్కూల్ ప్రతినిధులు పద్మజ, విజయ్, విజయ సాయి ప్రతినిధి కృష్ణ మోహన్, స్థానిక వ్యాపారవేత్త బచ్చు రామ్, రైడ్స్ సంస్థ అసోసియేట్ అధ్యక్షులు మహాజన్ నర్సింలు, కార్యదర్శి పార్వతి శేఖర్, ఉప సర్పంచ్ షేక్ నిసార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఇందూర్ చంద్ర శేఖర్, కర్క అశోక్, వంజరి మోహన్, కవులాస్ గంగాధర్, ఇందూర్ కార్తీక్, ఓబుల సాయన్న, పార్వతి ప్రవీణ్, ఏముల గజేందర్, గాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ ధరఖాస్తుదారుల వివరాల సేకరణ...



రుద్రూర్, బతుకమ్మ : నూతనంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి వద్దకు ప్రభుత్వ ఆదేశానుసారం ఏపిడి గంగా మోహన్ నేరుగా వెళ్లి పరిశీలించి వివరాలు సేకరించారు. ధరఖాస్తుదారులు గతంలో ఇచ్చిన వివరాలు నిజమా కాదా అనే కోణంలో విచారణ చేపట్టారు. ఆయన వెంట చిక్కడపల్లి సర్పంచ్ మచ్చూరి రమేష్, ఏపిఓ రాజేశ్వర్, కార్యదర్శి గౌస్, వార్డు సభ్యురాలు జ్యోతి, ఎఫ్ ఏ సాయిలు, భూమయ్య తదితరులు ఉన్నారు

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు సన్మానం



నందిపేట్ బతుకమ్మ.నందిపేట్ మండల కేంద్రంలోని కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు అండర్--14 క్రికెట్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు, గోవాలో జరిగిన ఆల్ ఇండియా మల్టీ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్--2026లో పాల్గొని విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను నందిపేట్ సర్పంచ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం కార్యదర్శి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎర్రం లింగం పూలదండలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నందిపేట్‌కు మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామ గౌడ్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, పీఈటీ సంతోష్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## భాదిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్ధిక సహాయం

భీమ్ గల్, బతుకమ్మ ఫభీమ్ గల్ పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని మృతి చెందిన పొలాస సుధాకర్ కుటుంబానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి రూ. 50 వేలు నగదు ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. భాధితుని మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర ఆవేదనను వ్యక్తం చేసి సంతాపం ప్రకటించారు. మృతునికి ఆసుపత్రి ఖర్చుల కోసం తన అనుచరులతో కుటుంబ సభ్యులకు పంపించారు. నగదు ఆర్ధిక సహాయాన్ని ఎమ్మెల్యే అనుచరులు రేగుల్ల రాములు, అక్రమ్ లు మృతుడు వైద్యం పొందిన హాస్పిటల్ కు వచ్చి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.



# గుమ్మిర్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీల అందజేత

### (పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం) సర్పంచ్ జమున సంజీవ్ యాదవ్

ఏర్గట్ల,బతుకమ్మ:గుమ్మిర్యాల గ్రామంలోని సోమవారం రోజున15 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను గ్రామ సర్పంచ్ జాముని సంజీవ్ యాదవ్,ఉప సర్పంచ్ జైడి కిషోర్‌లు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జాముని సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్



పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి ప్రత్యేక చొరవతో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తున్నామని తెలిపారు. అలాగే పేదోడి సొంతింటి కలను సాకారం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు.ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్ కు,ఉప సర్పంచ్ జైడి కిషోర్, గుమ్మిర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,కారోబార్ మారుతి,గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో నాలుగు ఫిర్యాదుల స్వీకరణ...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో నాలుగు ఫిర్యాదులు స్వీకరించినట్లు ఇంచార్జ్ ఎంపీడీవో హరి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఇందులో రెవెన్యూ -2, హౌసింగ్ -1, పంచాయతీరాజ్ -1 ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తానని ఆయన పేర్కొన్నారు.



## బావిలో పడి వ్యక్తి మృతి

కమ్మర్‌పల్లి, బతుకమ్మ :మండలంలోని హాసకొత్తూర్ గ్రామ శివారులో పాడుబడిన బావిలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం..మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా మహూర్ గడ్‌కు చెందిన రవిదాస్ రామ్దేవ్ పవర్ (31) వ్యవసాయ కూలీగా పనిచేస్తూ కుటుంబంతో హాసకొత్తూరులో నివాసముంటున్నాడు. కుటుంబ కలహాల కారణంగా మనస్తాపానికి గురైన రవిదాస్ బావిలో పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మృతుడి తమ్ముడు రామేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో లభించడంతో సోమవారం వైద్యులు సంఘటనా స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించి,అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

## గ్రామపంచాయతీ వర్కర్ల పై కక్షసాధింపు చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదు..

### - సీఐటీయు నాయకులు డిమాండ్...

రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండలంలోని రాయకూర్ గ్రామంలో గల గ్రామపంచాయతీ కార్యాలయంలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న బేగరి సాయిలు అనే వ్యక్తిని మాజీ ఎంపీటీసీ తోడేకర్ అనిల్ వ్యక్తిగతంగా కక్షగట్టి పని నుండి తొలగించడం జరిగిందని సీఐటియు నాయకులు ఆరోపిం చారు. ఈ విషయంలో సిఐటియు, గ్రామపంచాయతీ యూనియన్లు జోక్యం చేసుకొని గ్రామ కార్యదర్శితో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటి యు నాయకులు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుడు బేగరి సాయి లు సమస్య పరిష్కారం కాకపోవడంతో డిఎల్పిఓ, ఎంపిఓతో మాట్లాడడం జరిగిందన్నారు. ఎటువంటి తప్పు లేని బేగారి సాయిలుని విధుల్లోకి తీసుకో వాలని కోరడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి అనీల్ పెత్తనం చెలా యిస్తూ బేగారి సాయిలు కొడుకు రోడ్డుపై స్నానం చేశాడని అందుకు తనకు క్షమాపణ చెప్పాలని లేనిచో సాయిలును పనిలోకి తీసు కోనని ఒత్తిడి చేశార న్నారు. ఈ విషయంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, గ్రామపం చాయతీ జిల్లా అధ్యక్షులు సాగర్, కార్యదర్శి జంగం గంగాధర్ డిఎల్పిఓతో మాట్లాడి ఎటువంటి తప్పు చేయని సాయిలు పై చర్య తీసుకోవడం సరికాదని అన్నారు. ఒకవేళ ఇదే విధంగా ఇబ్బందులకు గురి చేస్తే కలెక్టర్ ను కలుస్తా మని హెచ్చరించడంతో, డిపిఓ జోక్యం చేసుకొని రాయకూర్ గ్రామానికి వచ్చి వార్డు మెంబర్లతో, యూనియన్ నాయకులతో ఇతర పెద్దల సమక్షంలో మాట్లాడి ఎటువంటి తప్పు చేయనటువంటి సాయి లును విధుల్లోకి తీసుకుం టున్నామని నిర్ణయం చేయడం జరిగింది. అలాగే పంచాయతీ వర్కర్ల పైన కక్షసాధింపు చర్యలకు పాల్పడితే సిఐటియు ఊరు కోదని హెచ్చరించడం జరిగింది. కార్మికుల రక్షణ కోసం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, సిఐటియు యూనియన్లు నిరంతరం పనిచేస్తాయని వారి సంక్షేమం కోసం పాటుపడతాయని అన్నారు. సమస్యను పరిష్కరించిన డీఎల్పిఓ, డిపిఓకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బేగారి గంగారం, ఆలపాటి హరికృష్ణ, వినోద్, ఈశ్వర్, సంతోష్, విశాల్, వినీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కమిషనర్ దిష్టిబొమ్మ దహనం





నందిపేట్ బతుకమ్మ.ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు నందిపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దూద వెంకటేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎన్నికల కమిషనర్ జ్ఞనేష్ కుమార్ ఏకతాటి నిర్ణయాలు సరికాదని వారు వెంటనే రాజీనామా చేయాలని దిష్టిబొమ్మ దహనం చేసి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు ర్యాలీగా వెళ్లినందిపేట్ మండల తాసిల్దార్ కు మెమొరండం సమర్పించారు ఈ కార్యక్రమంలో నందిపేట్ సర్పంచ్ ఎర్రం లింగం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిప్పెర సాయిరెడ్డి, నందిపేట్ టౌన్ అధ్యక్షుడు కాంతం చిన్నయ్య, నందిపేట్ మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్, నందిపేట్ మండల మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్బర్‌తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, కాంగ్రెస్ నాయకులు ఐలాపురం సుదర్శన్ గారు సొసైటీ మాజీ చైర్మన్ మోహన్ రావు గారు లోకా హనుమాన్లు గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు ఆట వస్తువుల పంపిణీ...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ వారి ఆధ్వర్యంలో సోమవారం సెక్టర్ లో ఉన్న 23 అంగన్వాడీ స్కూల్ లకు ఆట వస్తువులు, మ్యాట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మాజీ గవర్నర్ లైన్ వేమూరి లక్ష్మి, గౌరవ అతిథులుగా గ్రామ సర్పంచ్ ఇందూర్ సునీత చంద్రశేఖర్ లు హాజరై మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ రుద్రూర్ వారు అనేక సేవ కార్యక్రమాలు చేపడతారని అందులో భాగంగా ఈరోజు రుద్రూర్ సెక్టర్ లో ఉన్న 23 అంగన్వాడి స్కూల్ లకు పిల్లలు ఆడుకునేందుకు వివిధ రకాల ఆట వస్తువులు, మ్యాట్లను అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా క్లబ్ సభ్యులందరికీ శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ యొక్క సేవా కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన సాయి కుమార్ కు అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లయన్ గణపురం అశోక్, రీజియన్ చైర్మన్ లయన్ తన్నీరు సుబ్బారావు, క్లబ్ అధ్యక్షులు గుండూరు ప్రశాంత్ గౌడ్, కార్యదర్శి గెంటెల గంగాధర్,



కోశాధికారులు పార్వతి ప్రశాంత్, జీఎస్టి కోఆర్డినేటర్ శ్యాంసుందర్ పహాడే, జిల్లా చైర్మన్ కె.వి మోహన్, డైరెక్టర్లు కొత్తపల్లి రవికిరణ్, ముద్దసాని రాజు, తోట్ల కిరణ్ కుమార్, ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్ భాశెట్టి శృతి, శివకుమార్, వినయ్, కిరణ్ కుమార్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి...



## చిక్కడపల్లి గ్రామంలో పోలీసు కళాజాత కార్యక్రమం...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కళా బృందం, హెల్త్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిక్కడ్ పల్లి గ్రామంలో సోమవారం రాత్రి పోలీసు కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు నాటిక రూపంలో ప్రదర్శించారు. అత్యవసర సమయంలో డయల్ 112 గురించి వివరించారు. బాల్య వివాహాలను నిరోధించడం వలన మాత శిశు మరణాలను తగ్గించవచ్చన్నారు.ఆరోగ్య, మూఢ నమ్మకలు, మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతలో భాగంగా హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాధాన్యత గురించి వివరించారు. మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ బరువు కాదు బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. అతివేగంగా, రాంగ్ రూట్లో, మద్యం సేవించి, వాహనాలు నడపరాదని సూచించారు. అలాగే సైబర్ నేరగాళ్ల వలలో పడకండని జాగ్రత్తగా ఉండాలని, ఒక వేళ మోసపోతే 1930 కి ఫోన్ చేయగలరని వివరించారు. గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుతంగా మెలగాలని, అన్ని పండగలు స్నేహ పూర్వకంగా జరగాలని, సుఖ సంతోషాలతో మెలగాలని, ఆపద సమయంలో డయల్ 100 ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ ఏఎస్ఐ సత్తయ్య, గ్రామ సర్పంచ్ మచ్చూరి రమేష్ , ఉప సర్పంచ్ కళ్యాణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్ బి నగర్ ఏసీపీ క్రిష్ణయ్య సస్పెన్షన్



హైదరాబాద్, బతుకమ్మ :హైదరాబాద్ లోని ఎల్ బి.నగర్ లో ఏసీపీగా పని చేస్తున్న క్రిష్ణయ్యను సస్పెండ్ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. క్రిష్ణయ్యపై అవినీతి ఆరోపణలు, విధి నిర్వహణలో నిర్లక్ష్యంపై ఇది వరకే శాఖపరమైన చర్యలకు అధికారులు సిఫారసు చేశారు. అయితే ఆయన విధుల్లో ఉండగా అస్వస్థతకు గురై సోమవారమే డ్యూటీలో జాయిన్ అయ్యారు. ఈ నేపథ్యంలోనే క్రిష్ణయ్యను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు అందజేశారు.

# నల్లవెల్లి బీట్‌లో బర్డ్ వాచింగ్ ఫుట్ పెట్రోలింగ్




ఇందల్వాయి, బతుకమ్మ : ఇందల్వాయి మండల కేంద్రంలోని సిర్నాపల్లి వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ. ఇందల్వాయి రేంజ్ ఆధ్వర్యంలో సోమవారం అటవీ శాఖ సిబ్బందితో కలిసి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్నాపల్లి వాటర్‌ఫాల్ వద్ద బర్డ్ వాచింగ్ కార్యక్రమం నిర్వహించి, అక్కడ కనిపించిన వివిధ రకాల పక్షులను పరిశీలించారు. పక్షులు ఇతర వన్యప్రాణుల సంరక్షణ, వాటి సహజ ఆవాసాల పరిరక్షణపై సిబ్బందికి అవగాహన కల్పించారు.అనంతరం నల్లవెల్లి బీట్, కంపార్ట్‌మెంట్ నంబర్ 438లో అటవీ శాఖ సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణ, అక్రమ కార్యకలాపాల నివారణ, అటవీ రక్షణ చర్యలను పరిశీలించారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు, అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎఫ్ ఆర్ ఓ రవి మోహన్ బట్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ రాకేష్ సెక్షన్ ఆఫీసర్ సురేందర్. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఏసీబీకి చిక్కిన టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్

వెబ్ డెస్క్, బతుకమ్మ : నాలుగు లక్షల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు చిక్కారు టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్. సోమవారం మెహదీపట్నం టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ సునీత రూ.4 లక్షల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. హైదరాబాద్ సిటీ రేంజ్ 1 ఏసీబీ అధికారులు మెహదీపట్నం టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ తులసీరాం సునీత రూ.8 లక్షల లంచం డిమాండ్ చేసిందని బాధితుడు ఫిర్యాదు చేయడంతో స్కెచ్ వేశారు. పథకం ప్రకారం లంచం తీసుకుంటున్న సూపర్ వైజర్ ను పట్టుకుని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

.

# ముందస్తు స్క్రీనింగ్‌తో ముప్పును తప్పించుకోవచ్చు!



వెబ్ డెస్క్, బతుకమ్మ :కొలొరెక్టల్ క్యాన్సర్.. ఇది చాపకింద నీరులా వ్యాపిస్తూ పెద్దపేగు, మలాశయాన్ని కమ్మేస్తున్నది. శరీరంలో నెమ్మదిగా వృద్ధి చెందే ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలను తోడేస్తుంది. అయితే ఈ వ్యాధి క్యాన్సర్‌గా మారడానికి ముందు అంటే ప్రారంభ దశలో పాలిప్‌లు ఏర్పడతాయి. ఈ పాలిప్‌ల దశ నుంచి నెమ్మదిగా రూపాంతరం చెందుతూ క్యాన్సర్‌గా పరిణమిస్తుంది. దీనికి కొంత సమయం పడుతుంది. ఆ సమయమే రోగి జీవిత కాలాన్ని పెంచడానికి అత్యంత కీలకమైన అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ సమయంలో స్రీనింగ్ పరీక్షల ద్వారా పాలిప్‌లను గుర్తించి తొలగించడం లేదా క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించి చికిత్స అందిస్తే ఉత్తమ ఫలితాలు ఉంటాయి. అసలు ఈ కొలొరెక్టల్ క్యాన్సర్‌ను ఎప్పుడు గుర్తించాలి, ఎలా గుర్తించాలి, ముందస్తు స్క్రీనింగ్ వల్ల రోగికి కలిగే ప్రయోజనాలు ఏంటి తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.